# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 258 పేజీలు - 6 శుక్రవారం 09 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## స్పీకర్ హక్కులను హరిస్తున్నారు

- లోక్‌సభలో అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యలు
- ధీటుగా తిప్పికొట్టిన హోంమంత్రి అమిత్ షా

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 08:** సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ పార్లమెంట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హక్కులను కాలరాస్తున్నారని, ఆయన కోసం ప్రతిపక్షాలు పోరాడాల్సి వస్తోందని ఆరోపించారు. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా అఖిలేష్ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మీ హక్కులు, మా హక్కులను హరించివేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి మీరే న్యాయమూర్తి. కానీ మీ హక్కులు హరించివేస్తున్నారని నేను విన్నాను. మీ కోసం మేము పోరాడాలని అన్నారు. అఖిలేశ్ యాదవ్ చేసిన ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా కౌంటర్లు ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు స్పీకర్‌ను అవమానించడమేనని, స్పీకర్ హక్కులు ప్రతిపక్షానికి చెందినవి కావని ఆయన వ్యాఖ్యానించారు. స్పీకర్ హక్కులు సభ మొత్తానికి చెందుతాయని, ఈ విధంగా

వివరాలు 2లో

## అమెరికాలో కొనసాగుతున్న
# సీఎం పర్యటన

- కాగ్నిజెంట్,చార్లెస్ స్వాబ్ తదితర సంస్థలకు స్వాగతం
- బిజీ బిజీగా గడుపుతున్న రేవంత్ రెడ్డి
- పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా ఒప్పందాలు
- డల్లాస్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం
- మహాత్ముడికి ఘనంగా నివాళులు






**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 08:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా అమెరికాలో వివిధ బహుళజాతి సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ నెల 3న అమెరికా వెళ్లిన సీఎం ఇప్పటి వరకు ఐదు రోజుల వ్యవధిలో 10 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. ఈ క్రమంలో టెక్సాస్ చేరుకున్న సిఎం బృందం డల్లాస్‌లో మహాత్ముడి విగ్రహం వద్ద నివాళి అర్పించింది. పూలమాలు వేసిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీదర్ బాబు, కోమటిరెడ్డిలు శ్రద్ధాంజలి ఘటించారు. ఇక ఒప్పందాల్లో భాగంగా కాగ్నిజెంట్ సంస్థ త్వరలో హైదరాబాద్ లో అతిపెద్ద క్యాంపస్ ను ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ క్యాంపస్ ఏర్పాటు అయితే 15 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. వాల్ష్ కార్రా హోల్డింగ్స్ సంస్థ వీ?హబ్ లో ఐదు మిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. తెలంగాణ స్టార్టప్?లలో 100 మిలియన్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొంది. అదే విధంగా ఆర్సీసియం సంస్థతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ ద్వారా దాదాపు 500 హై ఎండ్ టెక్ ఉద్యోగాలు లభిస్తాయి.స్వచ్ఛ్ బయో సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటిచింది. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా ఐదు వందల మందికి కొలువులు రానున్నాయి. మరో సంస్థ ట్రైజిన్ టెక్నాలజీస్ హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవెలప్మెంట్, డెలివరీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ

వివరాలు 2లో



## మేడిగడ్డ, సుంకిశాల పాపం బిఆర్ఎస్‌దే

- లోపభూయిష్టంగా ప్రాజెక్టుల నిర్మాణంవిద్యుత్ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష
- నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 08:** మేడిగడ్డ ప్రాజెక్టుతోపాటు సుంకిశాల పాపం కూడా గత బిఆర్ఎస్ పాలకులదే నని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు.ఆ నెపం వేరొకరి పైద వేయడం దారుణమని విమర్శించారు. నాసికరమైన కట్టడం, డిజైన్ లోపం కారణంగానే 2021లో భారాస హయాంలో చేపట్టిన సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిందన్నారు. భారాస కాలం నాటి ప్రాజెక్టు డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని ఆరోపించారు. కూలిపోయే గోడలు కట్టి.. మరొకరిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వర్షాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై హైదరాబాద్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసుంకిశాలపై వార్తల్లో తప్పుడు ప్రచారం జరుగుతుందని చెప్పారు. మేడిగడ్డ గోదావరి నదిపై మాత్రమే కాదని, కృష్ణానదిని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టలేదని చెప్పారు. సుంకిశాలను బీఆర్ఎస్ నిర్మించిందని చెప్పారు. డిజైన్ లోపం వల్ల సుంకిశాల కూలిందని దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుంకిశాల కట్టింది తాము కాదని గత ప్రభుత్వం కట్టిందేనని స్పష్టం చేశారు. గోదావరి మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం కేసీఆర్ ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పారు. 2021లో మొదలు 2023 జూలైలో

వివరాలు 2లో

## జిఎస్టీ కుంభకోణంలో
# సిఐడి దూకుడు

- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ తదితరులకు నోటీసులు
- రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం




## పశ్చిమ బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ భట్టాచార్య (80) కన్నుమూత




**తొలి అక్షరం/కోల్‌కతా,ఆగస్టు 08, :** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య గురువారం ఉదయం కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, న్యూమోనియాతో బాధపడుతూ ఇవాళ తుదిశ్వాస విడిచారు. 2000 నుంచి 2011 వరకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. సిపిఎం పార్టీలో పొలిట్ బ్యూరో సభ్యుడిగా పని చేశారు. జ్యోతిబసు మంత్రవర్గంలో మంత్రిగా పని చేసి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. 1944 మార్చి బెంగాల్ ప్రెసిడెన్సీలో బుద్ధదేవ్ జన్మించారు. సిపిఎం పార్టీలో రాకముందు స్కూల్లో టీచర్‌గా పని చేశారు. ఆయనకు భార్య మీరా, కుమారుడు సుచేతన్ ఉన్నారు.

## లోక్ సభలో
# వక్ఫ్ సవరణ బిల్లు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 08:** కేంద్ర ప్రభుత్వం నేడు లోక్ సభలో వక్ఫ్(సవరణ) బిల్లును నిరసనల మధ్య ప్రవేశపెట్టింది. ఈ బిల్లు 1995 చట్టంలో గణనీయమైన మార్పులకు తావిచ్చింది. వక్ఫ్ బోర్డులో మహిళలను చేర్చింది. వక్ఫ్ ఆస్తి ప్రకటించడానికి ముందు భూమి వెరిఫికేషన్ తప్పనిసరి చేసింది. కాగా ముస్లిం పర్సనల్ లా బోర్డ్(ఏఐఎంపిఎల్ బి) దీనిని సమ్మతించబోమని ప్రకటించింది. 'ఇండియా' కూటమికి చెందిన పార్టీలు కూడా వక్ఫ్ చట్టంలో మార్పులను వ్యతిరేకించాయి.




## కేజ్రీవాల్ కస్టడీ ఆగస్టు 20 వరకు పొడిగింపు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 08:** ఎక్సైజ్ పాలసీ కుం భకోణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీని 20 వరకు ఢిల్లీ కోర్టు గురువారం పొడిగించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరుపరచగా ప్రత్యేక న్యాయ మూర్తి కావేరీ బవేజా కస్టదీని పొడిగించారు. ఈ కేసులో కేజ్రీవా ల్‌పై సిబిఐ దాఖలు చేసిన అదనపు చార్జిషీట్‌ను ఆగస్టు 12న కోర్టు పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. జూన్ 26న తీహార్ జైలులో కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టు చేసింది. ఎన్‌ఫో ర్స్‌మెంట్ డైరెక్టరేట్ నమోదు చేసిన మనీ లాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్ అరెస్టయి తీహార్ జైలులో ఉన్నారు.

## కాంగ్రెస్ హయాంలో పంచాయతీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి : హరీశ్‌రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 08:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని బిఆర్ఎస్ ఎంఎల్ఎ, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ కష్టంగా మారిందని తాము చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉలిక్కి పడుతుందని ఆక్షేపించారు. తాము పదేపదే అబద్ధం చెబుతున్నామని మంత్రి సీతక్క అంటున్నారని, అసలు ఏది అబద్ధం..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం 9వ నెలలోకి అడుగుపెడుతున్నా గ్రామ పంచాయతీలకు ఇప్పటికి 9 పైసలు కూడా చెల్లించలేదనేది అబద్ధమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రం నుంచి ఉపాధి హామీ, హెల్త్ మిషన్ వంటి పథకాల కింద వచ్చిన రూ.2,100 కోట్ల నిధులను గ్రామాలకు ఇవ్వకుండా దారి మళ్లించింది అబద్ధమా..? అని అడిగారు. 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ. 500 కోట్ల రూపాయలు నిధులు గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా ఆపింది అబద్ధమా..? అని ప్రశ్నించారు.గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధం ఆటకెక్కడం అబద్దమా..?..గ్రామాల్లో పారిశుద్ధ లోపంతో డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలడం అబద్ధమా..?..8 నెలలుగా జెడ్‌పిటిసి, ఎంపిటిసిలను

వివరాలు 2లో

# రాష్ట్రం మీదకు సీఎం రేవంత్ సోదరులు

**- రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహారంబిఆర్ఎస్ నేత, మాజీ ఎంఎల్ఏ బాల్క సుమన్ ఆరోపణ**

తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 08: సీఎం రేవంత్ తన సోదరులను తెలంగాణ వ్నిదకు వదిలేశారని..అతని సోదరులకు ఏ పదవులు లేకున్నా రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎంఎల్ఏ, బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సుమన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాక్షాత్తూ అసెంబ్లీ కమిటీ హాల్‌లో రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఏ హెూదా లేకున్నా స్పీకర్ దగ్గర వికారాబాద్ రివ్యూ వ్నిటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. కొడంగల్‌లో తిరుపతి రెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కులను పంచుతుంటే తమ జెడ్పిటీస్ మహిపాల్ అడ్డుకున్నారని తెలిపారు.రేవంత్ మరో సోదరుడు కొండల్ రెడ్డికి ఏ హెూదా ఉందని అధికారులతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారని ప్రశ్నించారు. రేవంత్ అమెరికా పర్యటనలో స్వచ్ఛ్ బయోతో రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల ఒప్పందం కుదుర్చుకుందని%ొ%ఆ కంపెనీ రేవంత్ మరో సోదరుడు ఎనుముల జగదీశ్ రెడ్డిదని తెలిపారు. పదిహేను రోజుల క్రితమే ఆ కంపెనీ ఏర్పాటయ్యిందని అన్నారు. ఇవే కాకుండా రేవంత్ సోదరుల ఆధ్వర్యంలో నాలుగు సంస్థలు ఏర్పాటు అయ్యాయన్నారు. ఈ సంస్థల ద్వారానే రేవంత్ బ్లాక్ మనీని వైట్‌గా మారుస్తున్నారని విమర్శలు గుప్పించారు. ప్రధాన కంపెనీలే కాకుండా రేవంత్ సోదరులు అనేక మైక్రో సంస్థల్లో డైరెక్టర్లుగా ఉన్నారన్నారు. రేవంత్ సోదరులు రియల్టర్లను బెదిరించి విచ్చల విడిగా అవినీతికి పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు.



## ఐదుగురు సీనియర ఐపిఎస్‌లకు పదోన్నతులు

**- డిజిపిలుగా ప్రమోట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 08: రాష్ట్రంలో పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు లభించాయి. అదనపు డీజీలుగా ఉన్న ఐదుగురు అధికారులను డీజీపీలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డితోపాటు అభిలాష బిస్త్, సౌమ్య మిశ్రా, షికా గోయల్‌ను డీజీపీలుగా ప్రమోట్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జీవో విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష బిస్త్, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, సీఐడీ చీఫ్ షికా గోయల్ పనిచేస్తు న్నారు.వారుఅవేస్థానాల్లోకొనసాగుతారని ఆదేశాల్లో పేర్కొన్నారు.

## జపాన్‌ను వణికించిన భారీ భూకంపం

**- సునామీ హెచ్చరికలు జారీ**

తొలి అక్షరం/టోక్యో,ఆగస్టు 08: జపాన్‌ను భారీ భూకంపం వణికించింది. దీంతో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. గురువారం దక్షిణ తీర ప్రాంతంలో క్యుషు ద్వీపం సమీపంలో ఇది సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 7.1గా నమోదైందని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. 30 కి.మీ. లోతులో భూకంప కేంద్రం నమోదైందని తెలిపింది. దాంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. క్యుషు, దగ్గర్లోని షికోకు ద్వీపాన్ని ఒక మీటరు ఎత్తుతో అలలు తాక్కొచ్చని ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే భూకంపకేంద్రం సమీపంలోని విమానాశ్రయం అద్దాలు దెబ్బతిన్నాయని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఏడాది మొదటి రోజే జపాన్‌లో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. దానిలో 200 మందిపైగా ప్రాణాలు కోల్పోయారు.

## ఎస్ఎల్‌బిసిని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

**- మండలి ఛైర్మన్ గుత్తా సంచలన వ్యాఖ్యలు**

తొలి అక్షరం/నల్లగొండ,ఆగస్టు 08: సుంకిశాల నిధులను ఎస్‌ఎల్ బీసీ సొరంగానికి కేటాయించి ఉంటే ఇప్పటికే పూర్తి జరిగి, గ్రావిటీ ద్వారా ఈజీగా వాటర్ వచ్చే అవకాశం ఉండేదని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేం దర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను గత ప్రభుత్వం పట్టించుకోకుండా, పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించి, పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వచ్చే రెండేళ్లలో నక్కలగండి, పెండ్లిపాకల ప్రాజెక్టులను పూర్తిచేసి హైదరాబాద్‌కు తాగునీరు అందిస్తామన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి, బునాదిగాని ఆయకట్టు కాలువల నిర్మాణం, లైనింగ్ పూర్తి చేయాలన్నారు.

## 20 లక్షల లంచం తీసకున్న ఇడి అధికారి


**- అరెస్ట్ చేసిన సిబిఐ అధికారులు**

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 08: ముంబైకు చెందిన ఒక నగల వ్యాపారి నుంచి రూ. 20 లక్షల లంచం పుచ్చుకుంటున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అసిస్టెంట్ డైరెక్టర్ ఒకరిని సిబిఐ గురువారం అరెస్టు చేసింది. ఆగస్టు 3, 4 తేదీలలో ఆ నగల వ్యాపారి ప్రాంగణాలలో ఇడి సోదాలు నిర్వహించింది. తనకు రూ. 25 లక్షల లంచం ఇవ్వకపోతే నగల వ్యాపారి కుమారుడిని అరెస్టు చేస్తానని ఇడి అసిస్టెంట్ డైరెక్టర్ సందీప్ సింగ్ యాదవ్ బెదిరించినట్లు సిబిఐ వెల్లడించింది. బేరసారాలు జరపగా రూ. 20 లక్షలకు వారి మధ్య ఒప్పందం కుదిరిందని సిబిఐ అధికారులు తెలిపారు. సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస (సిబిడిటి) నుంచి ఇడిలో చేరిన యాదవ్‌ను లంచం తీసుకుం టుండగా ప్రత్యక్షంగా పట్టుకున్నట్లు అధికారులు చెప్పారు.

## కాంగ్రెస్ హయాంలో పంచాయతీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి : హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

గౌరవ వేతనం ఇవ్వకపోవడం అబద్ధమా..? అని నిలదీశారు. మాజీ గ్రామ సర్పంచులు పెండింగ్ బిల్లుల కోసం ఛలో సచివాలయం పిలుపునిస్తే వారిని పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలకు నెలనెలా రూ. 275 కోట్లు, సంవత్సరానికి రూ. 3,300 కోట్ల నిధులు విడుదల చేసింది నిజం కాదా..? అని మంత్రి సీతక్కను అడిగారు. ఈ ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా సమస్యలు పరిష్కరించకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సరికాదని పేర్కొన్నారు. ఈ ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నది పచ్చి నిజం అని, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని హరీశ్ రావు కోరారు.




## అమెరికాలో కొనసాగుతున్న సీఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు ద్వారా దాదాపు 1000 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. హెచ్‌సీఏ హెల్త్ కేర్ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్ విస్తరించేందుకు అంగీకారం తెలిపింది. గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే ఏడాది వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించనున్నట్టు కార్నింగ్ సంస్థ వెల్లడించింది. వీవీంట్ పార్మా 400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్టు తెలిపింది. ఈ సంస్థ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. చా÷–లగ్గ÷స్ స్వాబ్ హైదరాబాద్ లో భారతదేశంలోనే మొదటి టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు ఇవాళ ప్రకటించింది. ఈ సంస్థ ఇండియాలో ఎంచుకున్న మొట్టమొదటి నగరం హైదరాబాద్ కావడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం అయ్యేందుకు వరల్డ్ బ్యాంకు సంసిద్ధతను ప్రకటించింది.

## జిఎస్టీ కుంభకోణంలో సిఐడి దూకుడు

**- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ తదితరులకు నోటీసులు**

**- రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం**




తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 08: జిఎస్టీ కుంభకోణంలో సిఐడి అధికారులు దూకుడు పెంచారు. జిఎస్‌టి కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌తో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరికి నోటీసులు ఇచ్చేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. కొద్ది రోజుల్లోనే వీరికి నోటీసులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. మొదట ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు చేపట్టారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ కేసును సిఐడికి అప్పగించింది. సిసిఎస్ నుంచి ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసు నమోదు చేసిన సిఐడి అధికారులు దర్యాప్తును ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం మేరకే మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ సహా నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వీస్ టాక్స్ అదనపు కమిషనర్ ఎస్‌వి కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబు, ప్లియాంటో టెక్నాలజీస్ కంపెనీ నిర్వాహకులకు నోటీసులు అందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. స్పెషల్ ఇనిషియేటివ్స్ వాట్సాప్ గ్రూపు ద్వారా సోమేశ్ కుమార్ సర్వీస్ టాక్స్ అధికారులు విశ్వేశ్వరరావు, శివరామ ప్రసాద్, శోభన్ బాబులకు ఆదేశాలు ఇచ్చినట్లు సిఐడి అధికారులు ఆధారాలను సేకరించినట్లు చెబుతున్నారు. కమర్షియల్ టాక్స్ సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ డైరెక్టర్ రవి కనూరి అందించిన ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా దర్యాప్తును సిఐడి అధికారులు చేపట్టారు. ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ చెల్లింపుల్లో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ సహా 75 కంపెనీలకు లబ్ది చేసినట్లు ఆధారాలను సేకరించారు. ఈ కుంభకోణంతో ప్రభుత్వ ఖజానాకు సుమారు 1000 కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు సిఐడి అధికారులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. సిఐడి దర్యాప్తు ముమ్మరం అయితే కీలక అంశాలు వెలు గులోకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ కేసును సిఐడి అధికారులు ప్రత్యేకంగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభు త్వం కూడా ఈ కేసుపై సీరియస్ గానే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పెద్దలు ఈ కేసు విషయంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసు కుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లేలా చేశారని ప్రభుత్వం భావించిన నేపథ్యంలోనే దీనిపై విచారణ చేపట్టింది. వీలైనంత వేగంగా విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్న నేపథ్యంలో సిఐడి అధికారు లు దూకుడు పెంచారు. కొద్దిరోజుల్లోనే నోటీసులు అందించి వారిని విచారించేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. సదరు అధికారుల ను విచారించిన తర్వాత కీలక అంశాలు బయటపడే అవకాశం ఉందని చెబుతున్నారు.

## ఎస్‌బీఐ ఛైర్మన్‌గా తెలంగాణ బిడ్డ ఎంపిక కావడం హర్షణీయం : వినోద్ కుమార్

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 08: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 27వ ఛైర్మన్‌గా తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల జిల్లా పెద్దపోతులపాడు గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాసులు శెట్టి నియామకం కావడం పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. చల్ల శ్రీనివాసులు శెట్టి ఒక మారుమూల గ్రామంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం విద్యనభ్యసించి, ఇప్పుడు ఎస్‌బీఐ ఛైర్మన్‌గా నియామకం అయ్యే స్థాయికి ఎదగడం గొప్ప పరిణామమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్‌బీఐ ఛైర్మన్‌గా ఇన్నేళ్ల కాలంలో తెలుగు వాళ్ళు ఎవరు నియామకం కాలేదని, ఇప్పుడు శ్రీనివాసులు శెట్టి నియామకం కావడం తెలంగాణ ప్రాంతానికి గొప్ప విశేషమని వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రాంతం నుంచి ఎస్‌బీఐ బ్యాంకు ఛైర్మన్‌గా నియామకం అయిన శ్రీనివాసులు శెట్టిని తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సన్మానించాలని వినోద్ కుమార్ కోరారు.





## స్పీకర్ హక్కులను హరిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడడం సరికాదని అన్నారు. స్పీకర్ హక్కుల పరిరక్షించేది తమరు కాదని అమిత్ షా సెటైర్లు వేశారు. కాగా ఈ వ్యాఖ్యలపై స్పీకర్ ఓం బిర్లా కూడా స్పందించారు. తనపైనా, సభలోని ఇతర సభ్యులు ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, తాను ఇదే కోరుకుంటున్నానని అన్నారు. స్పీకర్ స్థానంపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయకూడదని వ్యాఖ్యానించారు.ఇండియా కూటమి పక్షాల నిరసన మధ్య కేంద్రం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును లోక్‌సభలో మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశ పెట్టారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజం మెచ్చుకునేదిగా ఉంద న్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమే ఈ బిల్లు తీసుకొచ్చా మన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సరిగ్గా రూపొందించ లేదన్నారు. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఏ అధికరణకు వ్యతిరేకంగా లేదన్నారు. రాజకీయ కారణాలతో బిల్లు తీసుకొచ్చారని విపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కిరణ్ రిజిజు సభలో స్పష్టం చేశారు. ప్రజాస్వా మ్య దేశంలో న్యాయం అందిరకీ ఒకేలా ఉండాలన్నారు. మతాలవారీ న్యాయం ఉండదన్నారు.

## మేడిగడ్డ, సుంకిశాల పాపం బిఆర్ఎస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

సుంకిశాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వ పాపాలను తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని భట్టి ఫైర్ అయ్యారు. పాపాలను భరించలేక ఇప్పటికే ప్రజలు కేసీఆర్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పారని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పదోన్నతులపై ఉద్యోగులతో చర్చిస్తామని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎస్పీడీసీఎల్ అధికారులకు భట్టి విక్రమార్క అదేశించారు. వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు.ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధింత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతర్జాతీయ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాపై దిశానిర్దేశం చేశారు. ఎస్పీడీసీఎల్‌లో అంతర్గత బదిలీలు, ప్రమోషన్లపై కూడా ఆదేశాలు జారీ చేశామని అన్నారు. విద్యుత్ సరఫరాకు ఏదైనా ఇబ్బంది అయితే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల కోసమే నిరంతరం ఎస్పీడీసీఎల్ పనిచేస్తోందని మర్చిపోవద్దని అన్నారు.

## 2047 లక్ష్య సాధనలో ఖనిజ రంగం కీలకం

**- సవాళ్లను అధిగమిస్తూ పరిష్కార మార్గాలతో ముందుకు..గనుల రంగంపై జాతీయ సదస్సులో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి - ఎక్స్‌ప్లొరేషన్‌పై దృష్టికి కేంద్రం సంపూర్ణ సహకారం**

**- పదేళ్లుగా మోదీ ప్రభుత్వం సంస్కరణలతో ఈ రంగంలో సానుకూల మార్పులన్న కేంద్ర మంత్రి**



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 08: భారతదేశం 2047 నాటికి సంకల్పించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో మన ఖనిజరంగం పాత్ర అత్యంత కీలకమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా బొగ్గు, గనుల రంగంలో సానుకూల మార్పులు కనబడుతున్నాయన్నారు. గురువారం దిల్లీలో ఎంజిఎంఐ(మైనింగ్, జియాలజికల్, మెటలర్జికల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో.. గనులరంగంపై జరిగిన జాతీయ సదస్సులో విశిష్ట అతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి మాట్లాడుతూ..గనుల రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, వాటిని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల గురించి వివరించారు.భారతదేశపు తలసరి విద్యుత్ వినియోగం ప్రపంచ సగటుతో పోల్చుకుంటే.. మూడోవంతుగా ఉందన్న కేంద్ర మంత్రి..భారతదేశంలో పెరుగుతున్న పారిశ్రామికీకరణ, అభివృద్ధి కారణంగా రానున్న రోజుల్లో ప్రపంచ సగటును భారత్ చేరుకోవడం ఖాయమన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని భారతదేశంలో విద్యుదుత్పత్తిని పెంచేందుకు బొగ్గు ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో గనుల తవ్వకం విషయంలో..మొదటి దశ అయిన ఎక్స్‌ప్లొరేషన్ పక్రియలో రిస్క్ తీసుకునేందుకు కంపెనీలు ముందుకు రావడం లేదని.. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఎక్స్‌ప్లొరేషన్ పక్రియలో 50 శాతం ఖర్చును భరించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గుర్తుచేశారు. గనుల రంగంలో ఆత్మనిర్భరత సాధించేందుకు ఇలాంటి నిర్ణయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.బలమైన, సమర్థవంతమైన గనుల రంగాన్ని ఏర్పాటు చేసుకోకుండా.. భారత దేశం ఆత్మనిర్భరత సాధించడం సాధ్యం కాదన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాటలను ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గుర్తుచేస్తూ.. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం అన్ని సాధ్యమైన చర్యలు చేపడుతుందన్నారు. యూపీయే ప్రభుత్వంలో గనుల కుంభకోణాన్ని దృష్టిలో ఉంచుకుని, పారదర్శకమైన పద్ధతిలో వేలం విధానాన్ని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ కేంద్ర ప్రభుత్వం 'క్రిటికల్ మినలర్ మిషన్', 'ఆఫ్ సోర్ మినరల్ బ్లాక్స్ వేలం' వంటి సంస్కరణలు తీసుకొచ్చిన విషయాన్ని కిషన్ రెడ్డి ప్రస్తావించారు. దీని ద్వారా కీలకమైన ఖనిజాల విషయంలో దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందన్నారు. దీనికి తోడుగా విదేశాల్లోని గనులను లీజ్‌కు తీసుకునే విషయంలోనూ ప్రగతి సాధించామన్నారు.దేశంలో కోకింగ్ కోల్ దిగుమతిని తగ్గించేందుకు.. 'మిషన్ కోకింగ్ కోల్' కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. 2030 నాటికి 140 మిలియన్ టన్నుల కోకింగ్ కోల్ ఉత్పత్తి ఈ మిషన్ లక్ష్యమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీశ్ చంద్ర దూబే, గనుల శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావ్, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శులు, కోల్ ఇండియా ఛైర్మన్ పిఎం ప్రసాద్, ఎంజిఎంఐ అధ్యక్షుడు డాక్టర్ వీరారెడ్డితోపాటుగా బొగ్గు, గనుల రంగానికి చెందిన ప్రముఖులు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రయివేటు గనుల యజమానులు పాల్గొన్నారు.అనంతరం ఆయా సంస్థల సీఈవోలు, ఛైర్మన్లతో జరిగిన సమావేశంలో.. గనుల రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలు, తీసుకురావాల్సిన సంస్కరణలు తదితర అంశాలను కిషన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పనుల కారణంగా వొచ్చిన సానుకూల మార్పులను గుర్తుచేశారు. అందరి సహకారంతో భారత దేశాన్ని గనులు, ఖనిజాల రంగంలో ఆత్మనిర్భర్‌గా మార్చేందుకు కృషి చేస్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# నిరుపేద కుటుంబానికి గ్రామస్తుల అండ

**- మానవత్వం చాటుకున్న పడమటి గూడెం గ్రామస్తులు**



తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్ట్8: నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం గ్రామంలోని కడు పేదరికంలో ఉన్నా రెక్క ఆడితే కానీ డొక్కా ఆడని కుటుంబం ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బాధ వెంకన్న(57),లచ్చమ్మ(55) దంపతులు ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్యానికి గురి అయ్యారు. దీనిని గుర్తించిన గ్రామంలోని కొంతమంది యువకులు గ్రామస్తులకు విషయాన్ని వివరించారు. గత ఆరు నెలలుగా పూర్తిగా భార్యాభర్తల కిడ్నీలు ఫెయిల్ అయి డయాలసిస్ చికిత్స జరుగుతున్నది.వారి దగ్గర ఉన్న డబ్బులు మొత్తం పెట్టి చికిత్స చేయించుకున్నారు. కనీసం ప్రస్తుతం నిత్యవసర వస్తువులు మందులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతుండడంతో గ్రామస్తులు చల్లించిపోయారు.ప్రతి నెల హాస్పిటల్ చుట్టూ తిరగడానికి డబ్బులు లేకపోవడంతో చేసేదేమీ లేక ఇంటి దగ్గరే ఉంటున్నారు.వీరికి ఇద్దరు కూతుర్లు కాగా కుమారులు ఎవరు లేకపోవడం కూతుర్లకు వివాహం కాగా ఇద్దరు అల్లుళ్ళు అనారోగ్య కారణాల రీత్యా ఇద్దరు మరణించడం జరిగింది. పెద్ద కూతురుకు ఇద్దరు కుమారులు చిన్న కూతురుకు ఇద్దరు కుమార్తెలు అందరూ చిన్న పిల్లలు ఇటు కనీసం ఉండడానికి ఇల్లు లేక వర్షం వస్తే కురుస్తున్న ఇంట్లో ఇబ్బందులు పడుకుంటూ పోషణ సాగిస్తున్నారు. చికిత్స నిమిత్తం అత్యవసరంగా గ్రామస్తుల ఏకమై యువకులు వివిధ రాజకీయ సంఘాల నేతలు కలిసి 35వేల రూపాయలు నగదు జమ చేసి హాస్పటల్ ఖర్చు నిమిత్తం వారికి గురువారం ఇవ్వడం జరిగింది. ఇంకా ఎవరైనా దయామనులైన వారు కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. ప్రతి ఒక్కరికి వారు కులికి వెళ్లి పనిచేసి అందరి దగ్గర పేరుపొందారు.అటువంటివారు మంచానికే పరిమితం కావడంతో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు.

# బస్టాండ్‌లో నాటు నాటుతూ నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ

**- బస్టాండ్ సమస్యను పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం - ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వినర్ గంధసిరి జ్యోతిబసు**




తొలి అక్షరం/కురవి,ఆగస్ట్8: ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ లో నాటు నాటుతూ.. నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. కురవి మండల కేంద్రంలోని నూతన బస్టాండు మొదలై నాలుగు నెలలు గడుస్తున్నా ఆ బస్టాండ్ కి సిసి రోడ్డు లేక విద్యార్థులు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అదేవిధంగా గుడి సెంటర్లో బస్సులు ఆగడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్నది., మరియు ఆక్సిడెంట్లు జరుగుతున్నాయి.బస్టాండ్లో కనీస మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు,లైట్స్, వాటర్ సౌకర్యం లేక విద్యార్థులు,సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.బస్టాండ్ సమస్య గురించి సంబంధిత అధికారులకు అనేక సార్లు రిప్రెసెంట్ లెటర్ ల ద్వారా వివరించిన కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహాస్తున్నారు.కావున స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ గారు స్పందించి.ఎమ్మెల్యే గారి నిధుల ద్వారా బస్టాండ్ లో సిసి రోడ్లను,మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.కురవి మండల కేంద్రంలోని బస్టాండ్ సమస్యను పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్,నిమశెట్టి మురళి నాయకులు మున్నా,మహేష్,ఉజ్వల్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ భారీ ర్యాలీ

**- ఎంపీడీఓకు వినతిపత్రం అందజేత**







తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు8: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించలంటూ భారీర్యాలీనిర్వహించారు.గురు వారం నెల్లికుదురు మండల కేంద్రంలో విశ్రాంతిభవనం నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా అనంతరం ఎంపీడీవో బాలరాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా సిఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు పాల్గొని మాట్లాడుతూ....గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పెండింగ్ వేతనాలు ఇవ్వాలని 51 జీవోను రద్దు చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులు చనిపోతే దహన సంస్కారాలకు 30000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల తిలక్ బాబు గౌడ్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మారబోయిన శ్రీనివాస్ కార్యదర్శి బొల్లం ఎల్లయ్య వెంకన్న రామకోటి సుభాన్ పాషా ఉపేంద్ర పరశురాం వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## తండ తండాల్లో గోరు బంజారాల తీజ్ ఉత్సవాలు

**- ప్రకృతి పరవశించే సంప్రదాయ ఉత్సవం**

**- ఆటపాటలతో గిరిజనుల్లో జోష్**

**- తీజ్ పండుగకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి: బానోత్ మోహన్**





తొలి అక్షరం/ ఇనుగుర్తి, ఆగస్ట్8: గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలతో నిర్వహించే తీజ్ ఉత్సవాన్ని గురువారం అయ్యగారి పెల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజనుడు బానోత్ మోహన్ మాట్లాడుతూ..ప్రకృతితో ముడిపడి ఉన్న ఈ పండుగ,గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన,లంబాడి (బంజారా) సాంప్రదాయకంగా నిర్వహించుకునే తీజ్ పండగకు చాలా ప్రాధాన్యం ఉన్నదని పేర్కొన్నారు.వారి ఆచార సాంప్రదాయ ప్రకారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుంటారని యువతులు తొమ్మిది రోజులు ఎంతో నిష్ట తోటి,వెదరు బుట్టలో మట్టి గోధుమలు కలిపి ఉంచిన,బుట్టలను,మంచగట్టి, దాని మీద ఉంచి, పూజలు నిర్వహిస్తారు.కుటుంబం,వ్యవసాయం పాడిపంట,చల్లగా ఉండాలని,ప్రకృతిని ఆరాధిస్తారు అని తెలిపారు.అనంతరం గోధుమ బుట్టలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలోమాలోత్ మంజుల మంగ్య నాయక్, భూక్య చక్రు నాయక్,భూక్య యాకన్న,మాలోత్ రమేష్,వీరన్న,రాకేష్ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరుగు మాలల అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి



తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్8:ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాలల అమరవీరుల సంస్మరణ సభ ఖమ్మంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన ఈ మాలల అమరవీరుల సభను జిల్లాలో నలుమూలల నుండి హాజరై జయప్రదం చేయాలని మాల మహానాడు ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పేరం మల్లయ్య మాట్లాడుతూ... మాలల మృత వీరులకు నివాళులు అర్పించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి మేధావులు,డాక్టర్లు,లాయర్లు,ప్రభుత్వ ఉద్యోగులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య విజ్ఞప్తి చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే దోమల నివారణకు పరిష్కార మార్గం**

**- జిల్లా వైద్యాధికారి మాలతి స్పెషల్ ఆఫీసర్ విజయనిర్మల**





తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్8: పల్లె సీమల్లో ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే దోమల నివారణకు పరిష్కార మార్గమని ప్రధానంగా పలసీమలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మాలతి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పాతర్లపాడు జల్లేపల్లి గ్రామపంచాయతీలో పర్యటన చేశారు. గ్రామాలలో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు.పరిసరాల పరిశుభ్రత పై గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడీ, ఏఎన్ఎమ్ లు,ఆశ వర్కర్లతో కలిసి వార్డుల్లో గల్లీగల్లీ తిరిగారు.దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఇంటి పరిసరాల్లో ప్లాస్టిక్ డబ్బాలు,పాత టైర్లు, వాడి పారేసిన కొబ్బరి బోండాలు లేకుండా చూసుకోవాలని, ఇంటి పైకప్పుపై అనవసర వస్తువులు ఉంచడం వల్ల దోమలు వ్యాపిస్తాయన్నారు.ఒకసారి డెంగీ వ్యాధి వస్తే లక్షల్లో ఖర్చు చేసుకోవడమే కాకుండా కొన్నిసార్లు ప్రాణాలకే ప్రమాదం వాటిల్లు తుందన్నారు.నిల్వ నీటిలోనే దోమలు గుడ్లు పెట్టి లార్వా ద్వారా డెంగీ,మలేరియా వంటి ప్రాణాంత కరమైన వ్యాధులకు కారణమైన దోమలు వృద్ధి చెందుతాయని ప్రజలకు వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధుల నుంచి తమను తాము కాపాడుకోవచ్చని,అందుకే ప్రభుత్వం ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రైడేను పకడ్బందీగా నిర్వహిం చేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. సోమవారం నుంచి స్వచ్ఛదనం-పచ్చదనం అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ షేక్ సిలార్ ఎంపీ ఓ సూర్యనారాయణ మండల ప్రత్యేక అధికారి విజయనిర్మల మండల వైద్యాధికారులు డా.అలివేలు ఏఎన్ఎం సీతా పంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్ వాడీలు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలతో మండల ప్రజలు భయభ్రాంతులు

**- రాత్రి పగలు తేడా లేకుండా దొంగలు రెచ్చిపోతున్నారు**

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్8:వ్యవసాయ పనుల్లో ఉన్న రైతుల నుండి మొదలుకొని మహిళల మెడలో ఉన్న బంగారు ఆభరణాలు బ్యాంకులు నిర్మానుష ప్రదేశంలోని ఇండ్లు కిరాణా షాపులు దేవాలయాల్లో హుండీలు వాహనాలలో బ్యాటరీలు డీజిల్ గ్రానైట్ క్వారీలలో విలువైన వస్తువులు ఏ వస్తువైనా వదిలేది లేదు.ప్రత్యేక వాహనాల్లో వచ్చి దొంగతనాలకు పాల్పడుతున్నారు.బుధవారం అర్ధరాత్రి పిండిప్రోలు సమీపంలోని కేశపురం డొంక వద్ద సిమెంట్ ఇటుకల బ్రిక్స్ కంపెనీలో ఉన్న లారీలో బ్యాటరీలు దొంగలు ఎత్తుకెళ్లారు.మండలంలో ఉన్న పోలీసులు వివిధ పత్రికా మాధ్యమాల్లో ఎన్ని వార్తలు రాసిన నిమ్మకు మీరు ఎత్తనట్టు లాగా ఉన్నారు.తిరుమలాయపాలెం మండలానికి వచ్చే ఎస్సై లు సంవత్సరంలో ముగ్గురు మారుతున్నారు.ఈ దొంగతనాలకు అడ్డుకట్ట పడేది ఎప్పుడు.

## కూసుమంచి మండలం పాలేరు పర్యటనలో మంత్రి పొంగులేటి



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)ఆగస్ట్8: పాలేరు నియోజకవర్గంలో వర్షాలు కురుస్తున్నప్పటికీ చెరువులు పూర్తి స్థాయిలో నిండలేదు.ఇప్పుడు విడుదల చేసిన సాగర్ జలాలను అవసరమైన మేరకు పంటలకు వాడుకోవడం తో పాటు చెరువులను కూడా నింపుతాం.పాలేరు ఎడమ కాలువ నుంచి విడుదల చేసిన నీరు తెలంగాణా లో 2లక్షల 75 వేల ఎకరాలు, ఆంధ్రాలో 1లక్ష 20 వేల ఎకరాలకు అందుతుంది.గత సీజన్లో డ్యాముల్లో తగినంత నీరు లేకపోవడంతో ఒక పంటకే నీటిని విడుదల చేశారు.దేవుళ్ళు దీవించబట్టే ఇందిరమ్మ రాజ్యంలో రెండు పంటలకు సరిపడా నీరు వచ్చింది.కృష్ణా బేసిన్లో నీటి కొరత ఏర్పడితే సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించేందుకు వీలైనంత తొందరగా పూర్తి చేస్తాం.ఈనెల 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టును ప్రారంబించుకోబోతున్నాం.

## కన్నేటి వెంకన్నకు మంత్రి పొంగులేటి నివాళులు



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్8: కాంగ్రెస్ సీనియర్ నాయకులు,పాలేరు నియోజకవర్గ బీ బ్లాక్ మాజీ అధ్యక్షులు, మంగళగూడెం మాజీ సర్పంచ్ కన్నేటి వెంకన్న (60) బుధవారం మృతి చెందారు. తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

## ఆదర్శ పాఠశాలలో హిందూ పండితుగా తాత్కాలిక ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశం

**- ప్రిన్సిపల్ ఆనందబాబు**



తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్ట్8: నర్సింహులపేటలోని తెలుగాణ ఆదర్శ పాఠశాల నందు 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు హింది భాషను భోదించుటకు అనుభవం,అర్హత గల ఉపాధ్యాయులు కావాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఆనందపు తెలిపారు.ఈ ఉద్యోగ కోసం చూసినట్లయితే డిగ్రీలో హింది ద్వితీయ భాషను కలిగి హెచ్పిటి (హింది పండిట్ (ట్రైనింగ్ ) లేదా బిఈడి లో పొంది ఒక మెథడాలజిగా చదివి టెట్ అర్హత కలిగి ఉండాలి అని ఆయన తెలిపారు.ప్రతినెల 100 (వంద) పిరియడ్స్ వరకు మాత్రమే గౌరవ వేతనం పిరియడకు 182 రుల చొప్పున ఇవ్వలుడును.ఈ నియామకం తాత్కాలికమైనది.అర్హత,ఆసక్తి గల వారు ఈ నెల అనగా 12 న ఉదయం 11 గంటలకు మోడల్ స్కూల్ నందు తగిన ధృవీకరణ పత్రాలోలో ఇంటర్వు డెమో క్లాస్ కు హాజరు కావొచ్చని ప్రిన్సిపల్ ఆనంద బాబు తెలిపారు.

# తిమ్మక్కపేట లో ముమ్మరంగా స్వేచ్ఛదనం పారిశుద్ధ్య పనులు

**- పనులను పర్యవేక్షిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి అనిత**

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్8: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మురికి వాడలను పరిశుభ్రం చేయడం కోసం పారిశుద్ధ్య స్వచ్ఛ ధనం ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా గత మూడు రోజుల నుండి నిర్వహించిన తిమ్మక్కాపేట గ్రామపంచాయతీలో స్వచ్ఛ ధనం పరిశుభ్రత పారిశుద్ధ్య కార్యక్రమంలో గురువారం వర్షం లో సైతం ముమ్మరంగా పారిశుద్ధ్య పనులను చేపట్టారు సైడ్ కాలువలలో ఉన్నటువంటి బురదను వెలికితీస్తూ ఇరువైపులా ఉన్న అవసరంలేని మొక్కలను తొలగిస్తూ తడి చెత్త పొడి చెత్తను సేకరించి వేరు చేస్తూ వీధులన్నీ శుభ్రపరచారు ప్రధాన వీదుల వెంబడ ఉన్న ముళ్ళ పోదలను తొలగించారు.గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో ఎప్పటికప్పుడు చెత్తను




ఊరు చివర్లో ఉన్న డంపింగ్ యార్డ్ కు తరలించారు.వీధిలైట్ల మరమ్మతులు త్రాగునీరు పైపు లీకేజీ మరమ్మతులు చేపట్టారు దీంతో గ్రామం మొత్తంలో ఉన్న ప్రధాన వీధులన్నీ పరిశుభ్రంగా ఉన్నాయని ఆ గ్రామ ప్రత్యేక అధికారి అన్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బంది సహాయంతో రాజకీయ




పార్టీలు సంపూర్ణ సహకారాలు ఉండడం వలన ఎటువంటి వర్గ వివాదాలు లేకుండా తిమ్మక్కపేట గ్రామాన్ని సస్యశ్యామలంగా అభివృద్ధి బాటలో తీర్చిదిద్దుతున్నామని కార్యదర్శి అనిత తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గెలుపుకు సహకరించండి

**- నిమ్మల శ్రీను యాదవ్**

తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు8: మహబూబాబాద్ జిల్లా మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలానికి చెందిన నిమ్మల శ్రీను యాదవ్ పోటీలో ఉండి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు తనకు మద్దతుగా ఉంటారని అశిస్తున్నాని తెలిపారు.గత పది సంవత్సరాలనుండి కాంగ్రెస్ జెండాను తన బుజస్కంధాలపై మోస్తూ పార్టీ కష్టకాలంలోనూ ఇప్పటికీ గ్రంథాలయం, గురుకుల విద్యాలయం,గురించి పోరాటం చేశాడు. జెండాను వదలకుండా నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో రావడానికి డోర్నకల్ నియోజకవర్గం లోని నర్సింహులపేట మండలం నుంచి ఉమ్మడి వరంగల్ లోను భారీ మెజారిటీ తో గెలుపొందిన ప్రభుత్వం విప్, డోర్నకల్



శాసనసభ్యుడు డాక్టర్ రాంచంద్ర నాయక్ గెలుపు కోసం మండలం నుంచి నిరంతరం కష్టపడి, నేడు నర్సింల పేటమండలం లోని ఎంతో మంది సీనియర్ నాయకుల మన్ననలు పొంది వారి ఆశీర్వాదం తో నేడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే తెలంగాణా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మండలం నుంచి మండల యూత్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నానిఅందరూ మీవంతుగా మండలం లోని యూత్ కాంగ్రెస్ గెలుపు కోసం ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.

# నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) ఆగస్ట్8:తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఉదయం తొమ్మిది గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ బీట్ పరిధిలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడతారని తెలిపారు.అనంతరం అశోక్ నగర్ కాలనీలో సైడ్ డ్రెయినేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.ఆ తర్వాత పాల్వంచలో సింథటిక్ టెన్నిస్ కోర్టును,ఐడీఓసీలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభిస్తారని తెలిపారు. 11.45 నిమిషాలకు ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు మండలంలో సీతారామ ప్రాజెక్ట్ 18ఎల్ కాల్వను పరిశీలిస్తారని పేర్కొన్నారు.ఆ తర్వాత ఖమ్మం రూరల్ మండలంలోని టీఎన్జీఓస్ కాలనీలో చర్చిని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# మాజీ ఎంపిటిసి జగన్ మృతి పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,ఆగస్టు8: జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ ఏరియా కు చెందిన మాజీ ఎంపిటిసి జగన్ బుధవారం బిచుపల్లి వద్ద మృతి చెందారు.విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ గురువారం మాజీ ఎంపిటిసి జగన్ నివాసానికి చేరుకుని పార్థివదేహాన్ని సందర్శించి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపిటిసి జగన్ మృతి కలచివేసిందని పేర్కొన్నారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు.

# న్యాయవాదులపై దాడికి నిరసనగా కోర్టు విధులు బహిష్కరణ



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్8: జనగాం పోలీస్ స్టేషన్లో ఒక కేసు విషయం లో మాట్లాడటానికి వెళ్ళిన అమృత రావు మరియు కవిత న్యాయవాద దంపతుల పై పోలీసుల దాడినీ నిరసిస్తూ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు కోర్టు విధులు బహిష్కరిస్తూ రెడ్ రిబ్బన్ తో నిరసన కార్యక్రమం తెలియ జేస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అంబటి శ్రీనివాస్,తండ సారంగపాణి,తొగరు నర్సింహారెడ్డి,గుళ్ళ ప్రభాకర్,మోటురి రవి,కొంగరి రాజు,బోట్ల పవన్,కంసానీ అశోక్,బొడ్డుపెల్లి అజయ్,పొనుగోటి అజయ్,దాస్యం రంగనాథ స్వామి,మాంకాలి ప్రభాకర్ తదితర న్యాయవాదులు పాల్గొని నిరసన తెలియజేశారు.

# పోలీస్ శాఖలో బదిలీలు అనివార్యం

**- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్**

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్8:మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ సీఐ గా విధులు నిర్వహించి బదిలీ పై ఖమ్మం కమీషనరేట్ పరిధిలో కూసుమంచి సీఐ గా వెళ్తున్న సీఐ సంజీవ ని తొర్రూర్ ఎస్సై గా విధులు నిర్వహించి బదిలీ పై కూసుమంచి ఎస్సై గా వెళ్తున్న ఎస్సై జగదీష్ లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శావులతో సన్మానించిన మేమేంటో అందజేశారు.అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీ తిరుపతి రావు పాల్గొన్నారు.



# మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



తొలి అక్షరం/జడ్చర్ల టౌన్, ఆగస్టు8: జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నాగసాల 5 వ వార్డు వున్న మైనారిటీ గురుకుల పాఠశాలలో బాలుర-1 లో బుధవారం అన్నం వికటించి కడుపు నొప్పి వాంతులతో 48 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు, వారిని గంగపూర్ ఈ సందర్భంగా గురువారం మైనారిటీ గురుకుల పాఠశాల ను జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించారు.వంటగదిని పరిశీలించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...గురుకుల మైనారిటీ పాఠశాలలో బాలుర-1 లో భోజనం వికటించి కడుపు నొప్పి వాంతులతో 48 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం చాలా బాధాకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి, రాంమోహన్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దనిష్, కౌన్సిలర్లు నవనీత,కిరణ్,లత,చైతన్య, ఉమాశంకర్ ,అజహర్ మహమూద్ పాల్గొన్నారు.

# అబ్లాపూర్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**- మండల అధ్యక్షుని చేత నియామక పత్రాలు అందజేత**

తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్ట్8: మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది.అధ్యక్షులుగా ముమ్మని సురేష్, ఉపాధ్యక్షులుగా ముమ్మని ఆగమయ్య, ప్రధాన కార్యదర్శిగా రాజబోయిన కుమార్,కార్యదర్శిగా ముమ్మని సాయిలు, క్యాషియర్ గా ముమ్మని శ్రీశైలం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికైన నూతన కార్యవర్గానికి పాపన్నపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ గురువారం నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బుడిమె సత్యనారాయణ ముదిరాజ్,యువజన సంఘం మండల అధ్యక్షుడు కిరణ్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి వెంకటేశం ముదిరాజ్,అబ్లాపూర్ గ్రామ ముదిరాజ్ నాయకులు దుర్గేష్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



# ప్రముఖ సినీ టీవీ రచయిత రాజేంద్ర రాజు కాంచనపల్లికి సింహ అవార్డు




తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), ఆగస్ట్8: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన బంగారం నంది అవార్డు గ్రహీత రాజేంద్ర రాజు కాంచనపల్లి విశిష్ట పురస్కారం సింహ అవార్డు వరించింది. హైదరాబాద్ ఎలివేట్స్ కల్చరల్ ఎలైట్ లో ఘనంగా జరిగిన అవార్డు ప్రధానోత్సవ సభలో రాజేంద్ర రాజు ఈ అవార్డు అందుకున్నారు.ఉషా కిరణ్ మూవీస్ రామోజీ ఫిలిం సిటీ లో సీనియర్ సినీ టీవీ రచయితగా ప్రారంభమైన రాజేంద్ర రాజు ప్రస్థానం నిరాటంకంగా నిరంతరంగా కొనసాగుతూనే ఉంది.ఇటీవల రాజేంద్ర రాజు పర్యవేక్షణలో ఓ తండ్రి తీర్పు సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది. అందులో వీరు రాసిన పాట అమ్మానాన్నలు తెగిన గాలిపటాలు ఏ దరికి చేరలేని ఏకాకి జీవితాలు..' విన్నాను.కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. చాలా సేపు మౌనంగా ఉండిపోయాను.చాలా బాగుంది. కవిగా,సినీ టీవీ రచయితగా,నటుడిగా,డాన్సర్ గా, సింగర్ గా రాజేంద్ర రాజు మల్టీ టాలెంటెడ్ పర్సన్. ఒక వ్యక్తిలో ఇంత ప్రతిభ ఇన్ని కోణాలు ఉండటం అనేది ఆశ్చర్యకరమైన విషయం అద్భుతమైన విషయం కూడా.టెలివిజన్ రచయితల సంఘానికి ఫౌండర్ జనరల్ సెక్రటరీగా ఉన్న రాజేంద్ర రాజు ఐదు వేలకు పైగా డైలీ సీరియల్ రాయడం ఆయన అసమాన ప్రతిభకు నిదర్శనం.అని డాక్టర్ ఆలూరి విల్సన్ అభినందించారు.ఈ సందర్భంగా సింహ అవార్డు గ్రహీత రాజేంద్ర రాజు మాట్లాడుతూ...నాకెంత ఇష్టమైన దైవం లక్ష్మీనరసింహస్వామి ప్రతిరూపమైన సింహ అవార్డు అందుకోవడం నా పూర్వజన్మ సుకృతం. విశిష్టమైన సింహ అవార్డుకు నన్ను సెలెక్ట్ చేసిన జ్యూరీ మెంబర్స్ కు, మరియు డాక్టర్ ఆలూరి విల్సన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు. సింహ అవార్డు నాకు జన్మనిచ్చిన అమ్మానాన్నలు శ్రీమతి రజినీ దేవి వెంకటరమణ నరసింహా రాజులకు అంకితం చేస్తున్నాను అన్నారు.ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆలూరి కల్చరల్ ఆర్గనైజేషన్ ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో సినీ టీవీ ప్రముఖులు,రాజకీయ నాయకులు,కవులు,రచయితలు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



తొలి అక్షరం/వరంగల్,ఆగస్టు 8 : కాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్ లాంటి విష సంస్కృతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.నూతనముగా ఉన్నత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ కళాశాలలో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో ర్యాగింగ్ పై విద్యార్థులు అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఓ ప్రకటన చేశారు.విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాపంస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలన్నారు.ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని.ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు,ఇలాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే కళాశాల యాజమాన్యం తో పాటు అధ్యాపకులు తరచూ కొత్తగా చేరిన విద్యార్థులతో సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించాలి.ఎవరైనా కళాశాలల్లో ర్యాగింగ్ కు పాల్పడుతున్నట్లుగగాని, ర్యాగింగ్ గురివుతున్నట్లుగా విద్యార్థులు మౌనంగా ఉండకుండా తక్షణమే డయల్ 100 నంబర్ సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.


# దూబేను తీసేసి రాహుల్‌ను ఆడించాల్సింది: పాక్ క్రికెటర్




పోటీ లేదు, మనకు సాటిలేదని అనుకుంటే శ్రీలంక లాంటి ప్రభ కోల్పోయిన టీమ్? చేతిలో భారత్‌ఓడిపోయింది. ఆ జట్టును వైట్?వాష్ చేస్తుందని అనుకుంటే.. వరుస మ్యాచుల్లో ఓడి సిరీస్?ను పోగొట్టుకుంది టీమిండియా. లంక టూర్ మనకు మిక్స్?డ్ రిజల్ట్స్ అందించింది. తొలుత జరిగిన టీ20 సిరీస్?లో మెన్ ఇన్ బ్లూ ఎదురులేని ఆటతీరుతో విజేతగా నిలిచింది. మూడు టీ20ల సిరీస్?ను 3-0తో క్లీన్?స్వీప్ చేసింది. దీంతో వన్డే సిరీస్?లోనూ సేమ్ రిజల్ట్ రిపీట్ అవుతుందని అంతా ఊహించారు. పైగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ లాంటి స్టార్లంతా దిగడంతో లంకకు దబిడిదిబిడేనని అనుకున్నారు. కానీ సీన్ కట్ చేస్తే.. సిరీస్?ను 0-2 తేడాతో కోల్పోయింది భారత్. కెప్టెన్ రోహిత్ తప్పితే మిగిలిన బ్యాటింగ్ యూనిట్ ఫెయిల్ అవడం, బౌలర్లు అంచనాలను అందుకోకపోవడం, టీమ్ కాంబినేషన్ సెట్ కాకపోవడం ఇలా టీమిండియా ఓటమికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు జట్టు ఓటమి గురించి చర్చ నడుస్తున్న తరుణంలోనే సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు అన్యాయం జరిగిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నాలుగు, ఐదు నంబర్లలో ఆడే రాహుల్?ను తొలి రెండు వన్డేల్లో ఆరో, ఏడో పొజిషన్?లో ఆడించారు. ఆఖరి మ్యాచ్?లో అతడ్ని తీసేసి రిషత్ పంత్?ను టీమ్?లోకి తీసుకున్నారు. పంత్ విఫలమవడంతో రాహుల్ ఉంటే వికెట్ల పతనాన్ని ఆపి, ఇన్నింగ్స్?ను చక్కదిద్దేవాడనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ విషయంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ రియాక్ట్ అయ్యాడు. చివరి వన్డేలో రాహుల్?ను ఆడించకుండా టీమిండియా తప్పు చేసిందన్నాడు కమ్రాన్ అక్మల్. కావాలంటే శివమ్ దూబేను తీసేసి అతడ్ని ఆడించాల్సిందని, కథ వేరేలా ఉండేదన్నాడు. దీనిపై ఒక్కసారి ఆలోచించాల్సిందన్నాడు. 'కేఎల్ రాహుల్?ను బెంచ్?పై కూర్చోబెట్టడం షాకింగ్?గా అనిపించింది. అతడు ఓపెనర్. కానీ కీపింగ్ చేయగలడనే ఉద్దేశంతో 8వ నంబర్?లో ఆడించారు. అయినా ఓకే, కానీ టీమ్?లో నుంచి తీసేయడం కరెక్ట్ కాదు. కావాలంటే దూబేను తీసేయాల్సింది. సిరాజ్?తో పాటు ఇంకో ఎండ్?లో అక్షర్ పటేల్? వంటి స్పిన్నర్?తో బౌలింగ్ చేయించాల్సింది. రియాన్ పరాగ్?తో కూడా బౌలింగ్ వేయించొచ్చు. కానీ రాహుల్?ను తీసుకోకపోవడం కరెక్ట్ కాదు. అతడు ఉంటే టీమ్ బ్యాటింగ్ యూనిట్ బలంగా ఉండేది' అని అక్మల్ చెప్పుకొచ్చాడు.

# శ్రీలంక టీమ్‌కు జయసూర్య గుడ్‌బై

శ్రీలంక జట్టు ఇప్పుడు సెలబ్రేషన్స్?లో బిజీగా ఉంది. భారత్? లాంటి టాప్ టీమ్?పై సిరీస్ నెగ్గడంతో సంబురాల్లో మునిగిపోయారు సింహళ ఆటగాళ్లు. టీ20 సిరీస్?లో వైట్?వాష్ అయినా వెంటనే తేరుకొని వన్డే సిరీస్?లో టీమిండియాకు షాక్ ఇచ్చింది శ్రీలంక. ఆ సిరీస్?ను 2-0 తేడాతో గెలుచుకుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ లాంటి స్పెషలిస్ట్ ప్లేయర్లు ఉన్న టాప్ టీమ్?ను ఓడించడంతో వాళ్ల ఆనందానికి హద్దుల్లేకుండా పోయింది. సిరీస్ స్టార్ట్ అవడానికి ముందు ఎవరూ దీన్ని ఊహించలేదు. లంక పోటీ ఇస్తే అదే గొప్ప అనుకున్నారు. కానీ వరుస మ్యాచుల్లో రోహిత్ సేనను ఓడించి సిరీస్?ను సొంతం చేసుకుంటుందని అనుకోలేదు. భారత్?పై వన్డే సిరీస్?లో నెగ్గడం లంకకు 27 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. అప్పుడు జట్టులో సభ్యుడిగా ఉన్న సనత్ జయసూర్య ఇప్పుడు కూడా ఆ టీమ్?తో ట్రావెల్ అవుతున్నాడు. ఆ జట్టుకు తాత్కాలిక హెడ్ కోచ్?గా బాధ్యతలు చేపట్టిన ఈ దిగ్గజం.. వన్డే సిరీస్?లో టీమ్? గెలుపు కోసం చాలా కృషి చేశాడు. ఈ టూర్ మొదలవక ముందు రాజస్థాన్ రాయల్స్ టీమ్



హైపెర్ఫార్మెన్స్ డైరెక్టర్?గా ఉన్న జుబిన్ భరూచాను పిలిపించి ఆటగాళ్లకు స్పెషల్ కోచింగ్ ఇప్పించాడు. క్రీజులో నిలదొక్కుకోవడం, భారీ ఇన్నింగ్స్?లు ఆడటం ఎలాగో నేర్పించాడు. అలాగే లంక స్పిన్నర్లలో ధైర్యం నూరిపోశాడు. భారత్?పై గెలవగలమనే భరోసాను ఇచ్చి ఆడించాడు. ఇది వర్కౌట్ అయింది. అయితే ఆ జట్టు విజయం కోసం ఇంతగా ప్రయత్నించిన జయసూర్య టీమ్?ను వీడేందుకు సిద్ధమయ్యాడు. లంక తాత్కాలిక కోచ్?గా ఉన్న జయసూర్య త్వరలో తన బాధ్యతల నుంచి తప్పుకోనున్నాడు. నెక్స్ట్ ఇంగ్లండ్?తో జరిగే సిరీస్ తర్వాత అతడు కోచింగ్ నుంచి తప్పుకొని లంక క్రికెట్ బోర్డు వ్యవహారాల్లో బిజీ అవనున్నాడు. రెగ్యులర్ కోచ్ లేకపోవడంతో రెండు సిరీస్?ల కోసం ఆ రోల్?లోకి వచ్చిన జయసూర్య.. ఇంకొన్ని రోజుల్లో దిగిపోనున్నాడు. ఈ విషయాన్ని స్వయంగా జయసూర్యే తెలిపాడు. తమ టీమ్?కు ఓ మంచి పర్మినెంట్ కోచ్ రావాలని, జట్టును విజయాలబాటలో నడిపే వ్యక్తి రాక కోసం ఎదురు చూస్తున్నామని తెలిపాడు. భారత్ లాంటి టాప్ టీమ్?పై సిరీస్ నెగ్గడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని.. తమ జట్టు ఎంతో బాగా ఆడిందని మెచ్చుకున్నాడు. లంక టీమ్?లో మంచి టాలెంటెడ్ ప్లేయర్లు ఉన్నారని.. వాళ్లను సానబెడితే తిరుగుండదన్నాడు. అయితే జయసూర్య కోచింగ్ బాగుందని, సక్సెస్ అందించిన అతడు ఇంకొన్నాళ్లు ఆ రోల్?లో కొనసాగాలని లంక ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# పీఆర్ శ్రీజేష్‌కు ఘన వీడ్కోలు..




భారత హాకీ గోల్ కీపర్ శ్రీజేష్ తన కెరీర్‌కు ఘనంగా వీడ్కోలు పలికాడు. పారిస్ ఒలింపిక్స్ 2024లో భాగంగా స్పెయిన్‌తో గురువారం జరిగిన కాంస్య పోరులో చివరి సారిగా బరిలోకి దిగిన శ్రీజేష్.. అద్భుత విజయంతో ఆటకు అల్విదా ప్రకటించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 2-1తో స్పెయిన్‌ను ఓడించి వరుసగా రెండో కాంస్య పతకాన్ని సాధించింది. తన ఆఖరి మ్యాచ్‌లో గోల్‌కీపర్‌గా శ్రీజేష్ తన మార్క్ చూపించాడు. భారత గోల్ పోస్ట్‌కు అడ్డు గోడలా నిల్చొని స్పెయిన్ గోల్స్‌ను సమర్థవంతంగా అడ్డుకున్నాడు. ఈ విజయానంతరం భారత ఆటగాళ్లు శ్రీజేష్‌కు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. తమ భుజాలపై ఎత్తుకొని గోల్ పోస్ట్ పోల్‌పై కూర్చోబెట్టారు. అనంతరం తమ హాకీ స్టిక్స్‌తో శ్రీజేష్‌కు జేజేలు పలికారు. భారత విజయ లాంఛనం పూర్తయిన వెంటనే మైదానంలో బొక్క బోర్లా పడుకొని శ్రీజేష్ సాష్టాంగ నమస్కారం చేశాడు. అనంతరం భారత ఆటగాళ్లంతా అభినందిస్తూ అతనిపై పడుకున్నారు. చివరగా.. ప్రేక్షకులు, భారత ఆటగాళ్ల కరతాళ ధ్వనుల మధ్య శ్రీజేష్ బరువెక్కిన హృదయంతో మైదానం వీడాడు. ప్రస్తుతం శ్రీజేష్ వీడ్కోలుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ మ్యాచ్‌లో భారత్ ఎలాంటి తప్పిదాలు చేయకుండా టోక్యో ఒలింపిక్స్‌లో గెలిచిన బ్రాంజ్ మెడల్‌ను నిలబెట్టుకుంది. ప్రపంచానికి హాకీ ఆటను నేర్పిన భారత్‌కు ఇది 13వ ఒలింపిక్స్ మెడల్. వరుసగా 8 గోల్డ్ మెడల్స్ గెలిచిన భారత్.. ఆ తర్వాత లయ తప్పింది. టోక్యో ఒలింపిక్స్‌లో అసాధారణ ప్రదర్శనతో బ్రాంజ్ మెడల్ సాధించిన భారత్.. ఈ సారి మెరుగైన ప్రదర్శన చేసింది. కానీ జర్మనీతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో చివరి వరకు పోరాడి ఓటమిపాలైంది. స్పెయిన్‌తో జరిగిన బ్రాంజ్ మెడల్ మ్యాచ్‌లో ఎలాంటి తప్పిదం చేయలేదు. భారత్ తరఫున హర్మన్‌ప్రీత్ సింగ్(29వ నిమిషం, 33వ నిమిషం) రెండు గోల్స్ నమోదు చేయగా.. స్పెయిన్ తరఫున మార్క్ మిరాల్లేస్(18వ నిమిషం) ఏకైక గోల్ చేశాడు.

# వినేష్ ఫోగట్‌కు భారీ ఊరట..!

**- ఫైనల్ ఆడే అవకాశం ఇవ్వాలని అప్పీల్**

**- అప్పీల్‌ను స్వీకరించిన కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్**

**- రజత పతకంపై చిగురించిన ఆశలు**



భారత రెజ్లర్ వినేష్ ఫోగట్‌కు భారీ ఊరట లభించింది. పారిస్ ఒలింపిక్స్ 2024లో అసాధారణ ప్రదర్శనతో మహిళల 50 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో ఫైనల్ చేరిన వినేష్ ఫోగట్.. చివరి క్షణంలో అనర్హత వేటుకు గురైన విషయం తెలిసిందే. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఫైనల్ ఆడకుండా ఆమెను ఒలింపిక్స్ నిర్వాహకులు డిస్‌క్వాలిఫై చేశారు. ఈ అనర్హత వేటుపై వినేష్ ఫోగట్.. కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్‌ను ఆశ్రయించింది. రూల్స్ ప్రకారమే నిర్దేశిత బరువుతో సెమీఫైనల్ చేరిన తనకు కనీసం రజత పతకమైనా ఇవ్వాలని లేకుంటే.. ఫైనల్ ఆడే అవకాశం ఇవ్వాలని అప్పీల్ చేసింది. ఈ అప్పీల్‌ను కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ స్వీకరించింది. దాంతో ఆమె రజత పతకంపై ఆశలు చిగురించాయి. కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ వినేష్ ఫోగట్‌కు అనుకూలంగా తీర్పు ఇస్తే రజతం పతకం ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ విభాగం పోటీలు ముగిసాయి. సెమీస్‌లో వినేష్ ఫోగట్ చేతిలో ఓడిన క్యూబా రెజ్లర్ గుజ్మన్ లోపేజ్ ఫైనల్ ఆడింది. బుధవారం అర్ధరాత్రి జరిగిన ఫైనల్లో అమెరికా రెజ్లర్ సారా హిల్డర్‌బ్రాంట్ 3-0తో క్యూబా రెజ్లర్‌ను చిత్తు చేసింది. దాంతో ఆమెకు స్వర్ణం దక్కగా.. గుజ్మన్‌కు రజతం దక్కింది. ఫస్ట్ రౌండ్‌లో వినేశ్ ఫోగట్ చేతిలో ఓడిన జపాన్ ప్లేయర్ సుసాకీ కాంస్య పతకం దక్కింది. వినేష్ ఫోగట్ డిస్‌క్వాలిఫై కావడంతో సుసాకీకి రేపిచేజ్ రూపంలో కాంస్యపోరు ఆడే అవకాశం దక్కింది. రెండో ఛాన్స్ రావడంతో వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకర్ 10-0తో ఉక్రెయిన్ ప్లేయర్ ఒక్సానా లివాచ్‌ను ఓడించింది.

# హర్మన్‌సేన ఘన విజయం..




**- భారత్‌కు మరో కాంస్యం!**

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్ హాకీ టీమ్ కాంస్య పతకం కైవసం చేసుకుంది. గురువారం జరిగిన కాంస్యపోరులో భారత్ 2-1తో స్పెయిన్‌ను ఓడించింది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఈ గెలుపుతో గత టోక్యో ఒలింపిక్స్ 2020లో గెలిచిన బ్రాంజ్ మెడల్‌ను హర్మన్‌సింగ్ సేన నిలబెట్టుకుంది. ఈ గెలుపుతో భారత గోల్ కీపర్ శ్రీజేష్ తన కెరీర్‌కు ఘన వీడ్కోలు పలికాడు. తన ఆఖరి మ్యాచ్‌లో శ్రీజేష్ అద్భుతంగా గోల్స్‌ను అడ్డుకున్నాడు. భారత్ తరఫున హర్మన్‌ప్రీత్ సింగ్(29వ నిమిషం, 33వ నిమిషం) రెండు గోల్స్ నమోదు చేయగా.. స్పెయిన్ తరఫున మార్క్ మిరాల్లేస్(18వ నిమిషం) ఏకైక గోల్ చేశాడు. హాకీలో భారత్‌కు ఇది 13వ గోల్. తొలి క్వార్టర్స్‌లో ఇరు జట్లు హోరాహోరీగా తలపడటంతో గోల్స్ నమోదు కాలేదు. మ్యాచ్ ఆరంభంలోనే భారత ఫార్వర్డ్ ప్లేయర్ సుఖ్‌జీత్ సింగ్ గోల్ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. బంతిని గోల్‌పోస్ట్‌కు దూరంగా కొట్టాడు. ఆ కాసేపటికే స్పెయిన్‌కు పెనాల్టీ కార్నర్ లభించగా.. గోల్‌కీపర్ శ్రీజేష్ అద్భుతంగా అడ్డుకున్నాడు. అనంతరం భారత్ దూకుడుగా ఆడగా.. స్పెయిన్ అద్భుతంగా డిఫెండ్ చేసింది. దాంతో ఫస్ట్ క్వార్టర్ 0-0తో ముగిసింది. ౦ండో క్వార్టర్స్‌లో అటాకింగ్ అప్రోచ్ కనబర్చిన స్పెయిన్.. బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకొని భారత గోల్‌పోస్ట్‌పై దాడి చేసింది. ఈ క్రమంలో లభించిన పెనాల్టీ స్ట్రోక్‌ను స్పెయిన్ మిడ్‌ఫీల్డర్ మార్క్ మిరాల్లేస్ అద్భుతంగా గోల్ కొట్టి 1-0తో ఖాతా తెరిచాడు. ఆ తర్వాత మరింత దూకుడు పెంచిన స్పెయిన్.. బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకుంది. సెకండ్ క్వార్టర్స్ చివర్లో భారత్‌కు రెండు పెనాల్టీ కార్నర్స్ లభించగా.. ఒకటి వృథా చేసుకొని మరొకటి గోల్‌గా మలిచింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ తనదైన శైలిలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి స్కోర్‌ను 1-1తో సమం చేశాడు. మూడో క్వార్టర్‌లో హైడ్రామా చోటు చేసుకుంది. స్పెయిన్‌కు లభించిన పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మల్చగా.. రిఫరీ అనుమతించలేదు. బంతి స్పెయిన్ ఆటగాడి మోచేతిని తాకిన తర్వాత గోల్ పోస్ట్‌లోకి వెళిందని గోల్‌కు నిరాకరించారు. ఆ కాసేపటికే భారత్‌కులభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ గోల్‌గా మలిచి 2-1తో భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. చివరి క్వార్టర్ ఆరంభంలో భారత్‌కు గోల్ చేసే అవకాశం లభించగా.. సుఖ్‌జీత్ సింగ్ వృథా చేశాడు. బంతిని గోల్‌పోస్ట్‌కు దూరంగా కొట్టాడు. స్పానిష్ ప్లేయర్ బలంగా ఢీకొట్టడంతో భారత ప్లేయర్ హార్దిక్ సింగ్ తీవ్రంగా గాయప డ్డా డు. అతను మైదానం వీడగా.. రీప్లేస్‌మెంట్‌గా మన్‌ప్రీత్ బరిలోకి దిగాడు. బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న భారత్.. స్పెయిన్ రక్షణ శ్రేణిని ఛేదిస్తూ గోల్ పోస్ట్‌పైకి దాడి చేసింది. ఆట నాలుగు నిమిషాల్లో ముగుస్తుందనగా.. స్పెయిన్ గోల్ కీపర్ లేకుండా ఎక్స్‌ట్రా స్ట్రోక్ ప్లేయర్‌తో బరిలోకి దిగింది. భారత డిఫెన్స్‌ను ఛేధిస్తూ ముందుకు సాగిన స్పెయిన్‌కు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్ లభించగా.. భారత గోల్ కీపర్ పీఆర్ శ్రీజేష్ అద్భుతంగా అడ్డుకున్నాడు. స్పెయిన్ రివ్యూ తీసుకున్నా ఫలితం లేకపోయింది. కానీ హర్మన్‌ప్రీత్ కౌర్ తప్పిదం కారణంగా.. స్పెయిన్‌కు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్ లభించగా.. భారత్ అద్భుతంగా అడ్డుకుంది. దాంతో భారత విజయం లాంఛనమైంది.

# క్వార్టర్స్ చేరిన అమన్ సహ్రావత్..!




పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత రెజ్లర్ అమన్ సహ్రావత్ సత్తా చాటాడు. పురుషుల 57 కేజీల ప్రిక్వార్టర్స్‌లో అమన్ 10-0 తేడాతో వాద్లిమిర్(నార్త్ మాసిడోనియా)ని ఓడించి క్వార్టర్ ఫైనల్ చేరాడు. తొలి రౌండ్ ఆరంభం నుంచే ప్రత్యర్థిపై అమన్ ఆధిపత్యం ప్రదర్శించాడు. తొలి రౌండ్‌లో వాద్లిమిర్‌ను రెండుసార్లు కిందపడగొట్టి నాలుగు పాయింట్స్ సాధించాడు. ఆ తర్వాత కూడా జోరు కొనసాగించి మరో రెండు పాయింట్స్ రాబట్టాడు. రెండో రౌండ్‌లో కూడా ఇదే జోరు కనబర్చి ప్రత్యర్థిని మట్టికరిపించాడు. మరోవైపు మహిళల 57 కేజీల ప్రిక్వార్టర్స్‌లో అంశుమాలిక్ తీవ్రంగా నిరాశపర్చింది. గురువారం జరిగిన పోరులో 2-7 తేడాతో హెలెన్ లూయిస్(అమెరికా) చేతిలో ఓటమిపాలైంది. తొలి రౌండ్‌లో అమెరికా రెజ్లర్ రెండు పాయింట్స్ సాధించింది. రెండో రౌండ్‌లో ఆమె మరింత జోరు పెంచింది. అంశును రెండుసార్లు కిందపడగొట్టి నాలుగు పాయింట్స్ తన ఖాతాలో వేసుకుంది. భారత్ రెజ్లర్ చివర్లో రెండు పాయింట్స్ రాబట్టినా ఫలితం లేకపోయింది. హెలెన్ ఫైనల్ చేరితే మాలిక్‌కు రెపిచేజ్ రౌండ్ ద్వారా కాంస్య పోరులో పాల్గొనే అవకాశం దక్కుతుంది.


# నాగచైతన్య , నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం

**- వివరాలు వెల్లడించిన తండ్రి నాగార్జున**



టాలీవుడ్ హీరో నాగచైతన్య , నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం జరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలను నటుడు నాగార్జున సోషల్‌మీడియాలో పంచుకున్నారు. నా తనయుడు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం ఈరోజు ఉదయం 9.42 గంటలకు జరిగింది. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకోవడం సంతోషంగా ఉంది. మా కుటుంబంలోకి ఆమెను సంతోషంగా ఆహ్వానిస్తున్నాం. నూతన జంటకు నా అభినందనలు. వీరి జీవితం సంతోషం, ప్రేమతో నిండాలని కోరుకుంటున్నా 8.8.8 అనంతమైన ప్రేమకు నాంది అని నాగార్జున పేర్కొన్నారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందించారు. కొత్త జంటకు శుభాకాంక్షలు తెలిపారు. నాగచైతన్యకు గతంలో నటి సమంతతో పెళ్లయ్యాక కొంతకాలానికి వ్యక్తిగత కారణాల వల్ల వారిద్దరూ విడిపోయారు. చై-శోభిత ఎంతోకాలం నుంచి స్నేహితులుగా ఉన్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. శోభిత ధూళిపాళ్ల 2013లో ఫెమినా మిస్ ఇండియా టైటిల్ విన్నర్‌గా నిలిచారు. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నారు. నాగచైతన్య 'తండేల్'తో బిజీగా ఉన్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో ఇది రూపొందుతోంది.

# ఆ కథ నాకోసమే రాసినట్లుగా ఉంది: తాప్సీ



హసీన్ దిల్‌రుబా'తో 2021లో విజయాన్ని అందుకున్నారు నటి తాప్సీ ఇప్పుడు దీనికి కొనసాగింపుగా తెరకెక్కిన 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' విడుదలకు సిద్ధంగా ఉంది. ఈనేపథ్యంలోనే తాప్సీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 'హసీన్ దిల్‌రుబా'లో హీరోయిన్ పాత్ర కోసం మొదట వేరే నటిని అనుకున్నారని చెప్పారు. అనుకోని కారణాల వల్ల ఆమె సినిమాలో నటించకపోవడంతో.. తాను ఆ ప్రాజెక్ట్‌లో భాగమయ్యానని చెప్పారు. తానొక విభిన్నమైన కథతో సినిమా చేయాలనుకుంటున్నానని దర్శకురాలు కనికా ధిల్లాన్ ఓసారి నాకు చెప్పారు. ఆ కథ వినేందుకు నేనెంతో ఆసక్తిగా ఉన్నానని ఆమెకు తెలియజేశా. అదే సమయంలో నేను వేరే సినిమా షూటింగ్‌లో బిజీ అయ్యా. ఆ షూట్ పూర్తయ్యేసరికి.. కనికా వేరే నటిని సంప్రదించినట్లు తెలిసింది. వారిద్దరి మధ్య ఒప్పందం కుదిరిందని త్వరలో ఆ సినిమా పట్టాలెక్కనున్నట్లు వార్తలు వచ్చాయి. కొన్ని నెలల తర్వాత కనికా ఫోన్ చేసి.. ఎందుకు? ఏమిటి? అని ప్రశ్నించకుండా స్క్రిప్ట్ నరేషన్ కోసం ఆఫీస్‌కు రమ్మని పిలిచింది. స్క్రిప్ట్ విన్న వెంటనే ఈ కథ నాకోసమే రాసినట్లు అనిపించింది. వెంటనే ఆ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పా' అని తాప్సీ చెప్పారు. ఇందులో తాప్సీ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో యాక్ట్ చేశారు. 2021లో నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడీ చిత్రానికి కొనసాగింపుగా సిద్ధమైన 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' ఆగస్టు 9న విడుదలకు సిద్ధంగా ఉంది. విక్రాంత్ మస్సే, సన్నీ కౌశల్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు.

# పవన్ అద్భుతాలు సృష్టిస్తారు


**- నటి శ్రియ ఆసక్తికర కామెంట్స్**



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ను ఉద్దేశించి నటి శ్రియ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాదులోని ఓ షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆమె.. రానున్న రోజుల్లో పవన్‌కల్యాణ్ అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పవన్‌కల్యాణ్ అద్భుతమైన విజయం అందుకున్నారు. ఆయన విషయంలో నేనెంతో గర్వంగా ఉన్నా. మేమిద్దరం గతంలో 'బాలు' కోసం కలిసి వర్క్ చేశాం. ఆయన చాలా సైలెంట్‌గా ఉంటారు. శ్రమపడే మనస్తత్వం కలిగిన వ్యక్తి. ఆ సినిమాలోని ఓ పాట చిత్రీకరణ సమయంలో ఆయన కాలికి గాయమైంది. పాట షూట్ పూర్తయ్యేవరకూ ఆ విషయాన్ని ఎవరితోనూ చెప్పలేదు. ప్రజలకు మంచి చేయాలని ఎప్పుడూ తాపత్రయపడేవారు. ప్రజలు ఆయన్ని ఎన్నుకోవడం సంతోషంగా ఉంది. ఆయన అద్భుతాలు సృష్టిస్తారని నేను నమ్ముతున్నా అని శ్రియ తెలిపారు. చిరంజీవితో మరోసారి కలిసి వర్క్ చేయాలనుకుంటున్నానని చెప్పారు. ప్రస్తుతం తాను 'షో టైమ్' అనే కార్యక్రమం కోసం వర్క్ చేస్తున్నానని చెప్పారు. బాలీవుడ్‌లోనూ అవకాశాలు వస్తున్నాయ న్నారు. తెలుగులో తేజ సజ్జా మూవీ కోసం యాక్ట్ చేస్తున్నానన్నారు. సినిమాకు ఇప్పుడు భాషతో సంబంధం లేదని.. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు వీక్షిస్తున్నారని తెలిపారు. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లో ఏ చిత్ర పరిశ్రమ అంటే ఇష్టమని విలేకరి ప్రశ్నించగా.. ఇండియన్ సినిమా అని చెప్పడం తనకు ఇష్టమన్నారు.

# హరిహరవీరమల్లులో అనుపమ్ ఖేర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మరో అదనపు ఆకర్షణ తోడైంది. లెజెండరీ నటులలో ఒకరైన అనుపమ్ ఖేర్ హరి హర వీరమల్లు'లో భాగమయ్యారు. ఈ చిత్రంలో ఆయన అత్యంత విలువైన పాత్ర పోషిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారిగా లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్ తో తెరను పంచుకోబోతున్నారు. ఈ ఇద్దరు అగ్ర నటుల కలయికలో వచ్చే సన్నివేశాలు సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అభిమానులను ఎంతగానో అలరిస్తాయని నిర్మాతలు చెబుతున్నారు. 'హరి హర వీరమల్లు' చిత్రం జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతిని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జ్యోతి కృష్ణ 'హరి హర వీరమల్లు' చిత్ర దర్శకత్వ బాధ్యతలను తీసుకొని, సినిమాపై అంచనాలను పెంచే ప్రత్యేక టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న పవన్ కళ్యాణ్ అభిమానులు, ప్రత్యేక టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో, రెట్టింపు ఉత్సాహంతో మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస ఈ చిత్రం యొక్క మిగిలిన భాగం చిత్రీకరణ పూర్తి చేయడం కోసం సాంకేతికత బృందంలో చేరారు. లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి మరియు వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్, బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ వంటి దిగ్గజాలు ఈ అద్భుత చిత్రం కోసం పని చేస్తున్నారు. ఏ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే మిగిలిన భాగం చిత్రీకరణను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం చిత్రబృందం లొకేషన్ల వేటలో ఉంది. మరోవైపు నిర్మాణానంతర పనులు ప్రారంభించారు. వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. 'హరి హర వీరమల్లు పార్ట్-1: స్వార్డ్ లబ స్పిరిట్' త్వరలో విడుదల కానుంది. మరిన్ని వివరాలను నిర్మాతలు త్వరలో వెల్లడించనున్నారు.




# ఒకే ఫ్రేములో ముగ్గురు దిగ్గజ నటులు

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న అతికొద్ది మాలీవుడ్ నటుల్లో ఒకడు ఫహద్ ఫాసిల్. పుష్ప ది రైజ్ సినిమాతో తెలుగులో సూపర్ ఫేం సంపాదించాడు. ఈ క్రేజీ యాక్టర్ గురువారం పుట్టినరోజు జరుపుకుంటుండగా.. ఇండస్ట్రీ ప్రముఖులు, కోస్టార్లు, అభిమానులు శుభాకాంక్షలు తెలియ జేసారు. తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న వెట్టైయాన్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు ఫహద్ ఫాసిల్. షూటింగ్ సమయంలో భారతీయ సినిమా సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్, రజినీకాంత్‌తో ఫహద్ ఫాసిల్ కలిసి దిగిన స్టిల్ ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ముగ్గురు స్టార్ హీరోలను ఒకే ఫ్రేమ్‌లో చూసిన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. బర్త్ డే సందర్భంగా ఇప్పటికే వెట్టైయాన్ నుంచి ఫహద్ ఫాసిల్ లుక్ విడుదల చేయగా.. కాలేజ్ స్టూడెంట్‌లా బ్యాగ్ వేసుకొని హాయ్ చెప్తున్నట్టు ఉన్న పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. మరోవైపు పుష్ప ది రూల్ లుక్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది.జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహిస్తున్న వెట్టైయాన్ మూవీలో దుషారా విజయన్, రితికా సింగ్ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. మంజు వారియర్, రానా దగ్గుబాటి, రావు రమేశ్, రోహిణి మొల్లేటి ఇతర పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన వె÷-టటైయాన్ టైటిల్ టీజర్ నెట్టింట వైరల్ అవుతోంది.



# మిస్టర్ బచ్చన్..కొత్త ప్రపంచంలోకి వెళతారు

**- దర్శకుడు హరీశ్ శంకర్ వెల్లడి**




హరీశ్ శంకర్ దర్శకత్వంలో మాస్ హీరో రవితేజ నటించిన చిత్రం 'మిస్టర్ బచ్చన్' భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హరీశ్ శంకర్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమా విశేషాలను పంచుకుంటున్నారు. 'బాలీవుడ్ మూవీ 'రైడ్'కు రీమేక్‌గా 'మిస్టర్ బచ్చన్' తెరకెక్కినప్పటికీ ఒరిజినల్ కథకు దీనికీ పోలిక ఉండదు. 70 శాతం మార్పులు చేశాం. లవ్ స్టోరీ ప్రధానంగా దీన్ని తెరకెక్కించాం. కచ్చితంగా ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ ఓ కొత్త ప్రపంచంలోకి వెళ్తారు. హీరో చాలా ఎనర్జిటిక్‌గా ఉంటాడు. పాటలు కలర్‌ఫుల్‌గా ఉంటాయి. డైలాగులు ఎప్పటికీ గుర్తుపెట్టుకునేలా ఉంటాయని చెప్పారు. ఇక పవన్ కల్యాణ్‌తో తీస్తోన్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' గురించి మాట్లాడుతూ ఆ సినిమా ప్రారంభించిన సమయంలో తనపై వచ్చిన ట్రోలింగ్‌పై స్పందించారు. 'తెరీ' రీమేక్ (ఉస్తాద్ భగత్‌సింగ్) ఆపేయమని నన్ను ట్రోల్ చేస్తూ 2లక్షల 68వేల నెగెటివ్ ట్వీట్స్ వచ్చాయి. రికార్డు ఇది. ఏ దర్శకుడి మీద ఈ స్థాయిలో ట్రోలింగ్ ఎటాక్ జరగలేదు. అయినా నేను సినిమా తీయడం ఆపలేదు. ఆ టీజర్ విడుదలయ్యాక నన్ను ట్రోల్ చేసిన వాళ్లందరూ సారీ చెప్పారు' అని హరీశ్ శంకర్ అన్నారు. ఇక ఇటీవల తాను పవన్ కల్యాణ్‌ను కలిసినట్లు ఆయన వెల్లడించారు. సినిమాలు పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నారని.. త్వరలోనే దీని మిగిలిన షూటింగ్‌ను ప్రారంభిస్తామన్నారు.